TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 189 | ఆదివారం 06- 10 - 2024 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6/-

# సారూ...మాకు ఉద్యోగాలివ్వండి

## దశాబ్దాలుగా ఎదురుచూపులు

**జనం వెలుగు, నిజామాబాద్, అక్టోబర్ 05:–** 1998 డీఎస్సీ బాధితుల మోర రెండు దశాబ్దాలకు పైగా ఎదురు చూస్తున్న, తమ కళా సహకారం చేయాలని 1998 అర్హులు ప్రభుత్వన్ని కోరుతున్నారు. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిజామాబాదులో టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పిట్టల సంజీవ్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ 1998లో ఉపాధ్యాయ నియామకల్లో అధికారులు అనేక అవకతవకలకు పాల్పడి, అర్హులైన అభ్యర్థులను నియామకం చేయకుండా అక్రమ మార్గాల ద్వారా కొంతమంది నాన్ లోకల్ అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమించడం జరిగిందని అన్నారు. మానవతా దృక్పథంతో ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. డీఎస్సీ 98 క్వాలిఫై టీచర్స్ యూనియన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు డి.ఎల్.యన్.చారి మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం డీఎస్సీ 98 క్వాలిఫైడ్ టీచర్స్ కు తీరని అన్యాయం చేసిందని అన్నారు. దశాబ్దాల కాలం పాటు ఎదురుచూసిన అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం క్వాలిఫైడ్ బాధితులు పట్టించుకున్న పాపాన పోలేదు. 1998లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 1998 మెగా డీఎస్సీ అవినీతి అక్రమాల పుట్టగా మారింది. 98 మార్చ్ నుండి 2000 మార్చి వరకు 1998 డీఎస్సీ ప్యానెల్ అమలు కావలసిన కాలంలో, జనరల్ రిటైర్మెంట్స్, ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన



ఖాళీల సంఖ్యను మొత్తం లెక్కించి 98 డిఎస్సి వెయిటింగ్ అభ్యర్థులకు కేటాయించాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు 4567 మందికి యం.టి.ఎస్. పద్ధతిలో జీవో ఎంఎస్ నం.27, (2023మార్చ్ 15) ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వయోపరిమితి తో సంబంధం లేకుండా స్పెషల్ కేసుగా పరిగణించి న్యాయం చేస్తానన్న అప్పటి సీఎం కేసీఆర్ కూడా మాట నిలబెట్టుకోలేదు. రెండు దశాబ్దలకు పైగా ఎదురు చూస్తున్న తమ కళా సహకారం చేయాలని 1998 డియేస్సి అర్హులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి శ్రీనివాస్, శ్రీరామోజు కిషన్, నాగుల్ పేట్ ప్రతాప్, రాజేందర్, శ్రీనివాస్, కిషన్, లింబాద్రి, జహూరిద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

# ముున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

- కార్మిక కుటుంబాల్లో కానరాని దసరా ఆనందం
- మున్సిపల్ పారిశుద్ద కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు
- అడ్వకేట్ జగన్ మోహన్, బిఎస్పి నిర్మల్ జిల్లా ఇంచార్జీ

**జనం వెలుగు, నిర్మల్:–** నిర్మల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికుల నెలసరి జీతం, పిఎఫ్, ఈఎస్ఐ సమస్యల కోసం ఆందోళన చేస్తున్న వారికి బిఎస్పి నిర్మల్ జిల్లా ఇంచార్జీ జగన్ మోహన్ మద్దతు తెలిపినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులుగా సానిటరీ విభాగంలో 190, కొత్త లేబర్స్ 45, అలాగే 15 మంది కొత్త డ్రైవర్స్ అందరు కలిసి నిర్మల్ పట్టణంలోని పలు కాలనీలు అన్నింటిలో సానిటరీ వాటర్ సప్లై మొదలగు పనులు చేస్తున్న,వారు గత ఐదు రోజులుగా న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆందోలన చేస్తున్న కూడా ఒప్పంద కార్మికుల డిమాండ్ పరిష్కరించక పోవడం దారుణం అని జగన్ మోహన్ అన్నారు. ఒప్పంద కార్మికులకు 4 నెలల వేతనం ఔట్సోర్సింగ్ కార్మికులకు రెండునెలల వేతనం మూడు నెలల ఏరియర్స్ తో కార్మికులకు నేటికి చెల్లించకపోవడం నిర్మల్ మున్సిపల్ పాలకవర్గానికి అది కారులకు తగదని, కాంగ్రేస్ ప్రభుత్వం నిర్మల్ పారిశుద్ధ కార్మికులు సమస్యలు గాలికి వదిలేసారని విమర్షించారు, పట్టణంలో పారిశుద్ధ కార్మికులు విధులు నిర్వహించక పోవడం వలన పలు పట్టణం లో దుర్గంధం వల్ల వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నదని వెంటనే న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వీరికి ఉద్యోగ భద్రతకు చొరవ



చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా, దీపారళి పండుగలు రానున్నయని ఒప్పంద కార్మికులకు వేతనాలు చెల్లించాలని వీరి పట్ల నిర్లక్యం తగదని గత నాలుగు నెలల నుంచి వేతనాలు మున్సిపల్ కార్మికులకు చెల్లించకుండా కూడ విధులను బాధ్యతగా నిర్వహించిన కార్మికులు గొప్పతనం అని, వెంటనే కార్మికుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని జగన్ మోహన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా మహిళ కన్వీనర్ ఎస్కే. లక్ష్మి యాదవ్, నాయకులు పులి శ్రీనివాస్, బ్యాగరి ఈశ్వర్, గైక్వాడ్ జైయ్, పత్రి తిరుమల మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పును నిర్లక్ష్యం చేస్తున్న సిఎం

## సిఎంతో తాడోపేడో తేల్చుకుంటాం
## ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్

**జనం వెలుగు, బాల్కొండ:–** ఎస్సి వర్గీకరణ కోసం గత ఆగష్టు 1 న ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పును సిఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నాడని ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ విమర్శించాడు. మండల కేంద్రమైన వేల్పూరులో ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి మంద ప్రభాకర్ మాదిగా అద్య క్షతన శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఎస్సి వర్గీకరణ అమలు చేసిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేస్తానని, గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో చెప్పిన సిఎం, ఎస్సీ వర్గీకరణ చేయకుండానే డీఎస్సీ ఫలితాలు విడుదల చెయ్యడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. దేశంలోనే అత్యున్నత న్యాయస్థాన మైన సుప్రీం కోర్టు తీర్పును తెలంగాణ సిఎం ప్రక్కన పెట్టి మాదిగ జాతికి చేసిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 9 నుండి రోడెక్కనుందని ఆయన తెలిపాడు. అందులో భాగంగానే ఈ నెల 9 న జిల్లా కేంద్రంలో జరిగే మాదిగలు నల్ల జెండాలతో నిర్వహించే నిరసన ప్రదర్శనను విజయవంతం చెయ్యాలని ఆయన పిలుపునిచ్చాడు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో బిసిలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా, దేశంలోనే అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును బేఖాతర్ చేస్తు ఎస్సీ వర్గీకరణ చేయడం లేదని ఆయన మండి పడ్డాడు. ఏలాంటి డిమాండ్ లేకున్న ఇద్దరి కంటే ఎక్కువ సంతాన వంతులు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపిటిసి సభ్యులను అర్హులను చేసేందుకు ప్రత్యేక చట్టం చేసి,ఓటు బ్యాంకు రాజకీయాలకు పునాది రాయి వేసినావని ఆయన ఆందోళన వ్యక్తం చేశాడు. ఎస్సి వర్గీకరణను చేసే హక్కు రాష్ట్ర ప్రభత్వానికి అధికారం ఉందని సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పిందని తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించి, అందరికన్నా ముందు తీర్పును స్వాగతించి ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడుతానని అన్నాడని ఆయన తెలిపాడు. ప్రస్తుత నోటిఫికేషన్లకు వర్తింప జేస్తామని అవసరం అయితే ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో సిఎం హామీ ఇచ్చాడని, ఎస్సీ వర్గీకరణ నేటికీ అమలులోకి తీసుకురాలేదని ఆయన తెలిపాడు. అసెంబ్లీలో సిఎం మాట ఇచ్చినందుకు రేవంత్ రెడ్డి మీద నమ్మకంతో ఎదురు చూశామని మాదిగలను మోసం చేసి సిఎం డీఎస్సీ ఫలితాలను విడుదల చెయ్యడం జరిగిందని ఆయన తెలిపాడు. ఎస్సీ వర్గీకరణ లేకుండా 11062 ఉపాధ్యాయ పోస్టులు డిఎస్సీ ద్వారా భర్తీ చేస్తూ మాదిగలకు అన్యాయం చేశాడని, సిఎం మాదిగ జాతిని



నమ్మించి మోసం చేశాడని ఆయన ఆరోపించాడు. ఎస్సి వర్గీకరణ జరిగితే డిఎస్సీలో గల 11062 ఉద్యోగాల్లో సుమారు 1200 మంది మాదిగలకు ఉద్యోగాలు రాకుండా చేశాడని, ప్రస్తుతం 3 లేదా 4 వందల మందికి వచ్చే పరి స్థితి లేదని ఆయన చెప్పాడు. ఇంకా గ్రూప్ 1, 2తో పాటు మిగితా ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రకటించాడని, వాటిలో మాదిగలకు చేసిన ఘోర మైన అన్యాయానికి కారకుడు సిఎంతో తాడోపేడో తేల్చుకుంటామని ఆయన హెచ్చరించడం జరిగింది. ఈ విలేఖరుల సమావేశంలో ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి మంద ప్రభాకర్ మాదిగ, ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం రాజేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకుడు బోయిది బాలకిషన్ మాదిగ, ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకుడు బక్కోల ప్రశాంత్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకుడు దూమల బాబూరావు మాదిగ, ఎంఆర్ పిఎస్ మండల నాయకుడు సాట్లపల్లి రఘు మాదిగ, నల్లూరి చందు మాదిగ, కత్తి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు



**జనం వెలుగు, నిజామాబాద్, అక్టోబర్ 05:** కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా జయంతి ఉత్సవాలు జరిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ముత్తెన్న, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, పర్యవేక్షకుడు పవన్ తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. జయంతి వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

**ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి-సుప్రీం కోర్ట్**

**హర్షం వ్యక్తం చేసిన నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్**




**జనం వెలుగు, న్యూఢిల్లీ:–** ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. జర్నలిస్టులు రాసిన కథనాలను ప్రభుత్వంపై విమర్శలుగా భావించి ఆయా జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని సూచించింది. అలా చేస్తే అది భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించినట్లే అవుతుందని పేర్కొన్నది. అదేవిధంగా జర్నలిస్ట్ అభిషేఖ్ ఉపాధ్యాయ్‌ను అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ మంజూరు చేసింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**జనం వెలుగు, బాల్కొండ:–** బాల్కొండ మండలంలోని బోదేపల్లి గ్రామానికి చెందిన బర్రెల కాపరి ఎట్టెం మల్లయ్య కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెసు పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి అందించడం జరిగింది. ఎట్టెం మల్లయ్య ప్రమాదవశాత్తు గ్రామ చెరువులో పడి మృతి చెందగా, కుటుంబ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీ జె ఎస్ ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**జనం వెలుగు, బోధన్ డివిజన్:–** తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని, బోధన్ పట్టణం లోని అంబేద్కర్ కాలనీ లో టీ జె ఎస్ ఎస్ నిజామాబాద్ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు మీర్జాపురం రామకృష్ణ ఆధ్వర్యం లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ రిపోర్టర్లు శ్రీకాంత్. రాహుల్ రమేష్ షేక్ సాయన్న యూనియన్ లో సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు.ఈ సంధర్భంగా సీనియర్ జర్నలిస్టు సాయన్న మాట్లాడుతూ,తాను గతం లో ప్రజాశక్తి,ప్రజా జ్యోతి,చట్టం పత్రికలలో పని చేసిన అనుభవం వుందని అన్నారు.రోడ్డు ప్రమాదం జరిగినందున పత్రికా రంగానికి దూరం కావాల్సి వచ్చిందని ప్రస్తుతం జనం వెలుగు తెలుగు దినపత్రికలో బోధన్ టౌన్ రిపోర్టర్ గా పనిచేస్తున్నానని తెలిపారు. టీ జె ఎస్ ఎస్ యూనియన్ నియమ నిబంధాలను పాటిస్తూ నిజామాబాద్ జిల్లాలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయిస్తానని ఆశ భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో వివిధ పేపర్ల రిపోర్టర్ లు పాల్గొన్నారు.

# అందరి ఆశీర్వాదాలు కారణంగానే నేను టిపిసిసి అధ్యక్షుడిని అయ్యాను

**నిజామాబాద్ కు స్టేడియం మహిళ కళాశాల ఇంజనీరింగ్ కళాశాలకు ప్రపోజల్స్**

**టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**



**జనం వెలుగు, నిజామాబాద్ అక్టోబర్ 5:–** పత్రిక విలేఖరులు ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా అందరి ఆశీర్వాదాలు కారణంగానే నేను పార్టీ అధ్యక్ష పదవికి చేరుకున్నాను అని టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విలేకరులతో చిట్ చాట్ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం వంశీ హోటల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు యిచ్చారు. రాష్ట్రంలో నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాలు వెనుకబడిపోయాయని వాటి అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఇంకొక మెడికల్ కాలేజ్ ని సి ఎస్ ఐ ఆధ్వర్యంలో త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు.

సిఎస్ఐ సంస్థ కూడా ప్రభుత్వసెమి సంస్థని అని గతంలో మెడికల్ కాలేజీ ఉండే దానిని పునరుద్ధరింపజేసి ఆధునిక హంగులతో ఇంకొక మెడికల్ కాలేజీను అందుబాటులోకి తెస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. నిజామాబాద్ కు ప్రభుత్వ మహిళ కాలేజీ మరియు స్పోర్ట్స్ స్టేడియం మరియు డిచ్పల్లి నందు ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కు ప్రయత్నాలు జరుగుతున్నాయని తన హయాంలో తప్పక ఈ మూడింటిని సాధించి ఓపెనింగ్ చేపిస్తామని తెలిపారు. షుగర్ ఫ్యాక్టరీస్ కై కమిటీ వేయడం జరిగిందని 40 కోట్లు విడుదల చేశామన్నారు అది ప్రాసెస్ లో ఉందన్నారు. నిజామాబాద్ జిల్లా పసుపు వరి పంటలకు ప్రసిద్ధి చెందినదని వాటికి అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు పై గతంలో నమ్మకము అభిమానం ఉండే ఇప్పుడు అది కూడా కోల్పోయాడని తెలియజేశారు. 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎంత రుణమాఫీ చేసిందో దానికంటే పది రేట్లు అధికంగా మేము 9 నెలల్లోనే 18వేల కోట్లు ఆగస్టు 15 వరకు రైతులకు అందజేశామన్నారు. దేశంలో రైతుల రుణమాఫీశేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాష్ట్ర పగ్గాలు చేపట్టినప్పుడు కెసిఆర్ ఏడున్నర లక్షల కోట్ల అప్పు చూపించాడని దానికి 12వేల కోట్ల వడ్డీ ప్రతినెల చెల్లిస్తున్నామని తెలిపారు. అటువంటి చెల్లిస్తూనే ఇటు అభివృద్ధి సంక్షేమంపై వైపు పరుగులు తీస్తున్నామన్నారు. కేటీఆర్ హరీష్ రావు రోజుకు అబద్ధం మాట్లాడడంలో నిష్ణాత్ములని తెలిపారు. వారి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు తప్పక తన హయాంలో కేటాయించేలా 100% కృషి చేసి ఇప్పించే బాధ్యత తనది అని చెప్పారు. గతంలో హైదరాబాద్ సిటీ రాక్స్ లేక్స్ కుంటలు చెరువులు మధ్యలో ఉండేదని అప్పటి నిజాం పరిపాలన దాక్షకుడని 100 ఏండ్ల ముందు చూపుతో కుంటలు చెరువులు హైదరాబాదులో నిర్మించార ని తెలిపారు. గత 10 సంవత్సరాల కాలంలో కేసీఆర్ టిఆర్ఎస్ మొత్తం కుంటలను చెరువుల భూములను గుడుల భూములను ఆక్రమించుకొని వారి లీడర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారము నడిపించారని దాని పర్యవసానమే వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ అంతా నీటిమయం అయితుందన్నారు. 1908 సంవత్సరంలో హైదరాబాద్ జనాభా 78,000 ఉండేదని అప్పుడు భారీ వర్షాల కారణంగా 18,000 మంది కొట్టుకుపోయారని తెలిపారు. హైడ్రాకు తన మన అనే భేదం లేదని దాని పని అది చేసుకోపోతుందన్నారు. ముచ్చర్ల లో ఫోర్త్ సిటీని ఏర్పాటు చేయాలని లక్ష యాభై వేల కోట్లతో అంచనా వేయడం జరిగిందన్నారు. మూసి ప్రక్షాళన పనులకు శ్రీకారం చుట్టామన్నారు దానిని కేటీఆర్ హరీష్ రావులు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. 18 వేల పేదలకు ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ లను ముస్తాబు చేసి అందిస్తున్నామన్నారు. గతంలో టిఆర్ఎస్ సమయంలో డబుల్ బెడ్ రూమ్ లను సగంలోనే వదిలేసి వెళ్లిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వము స్పోర్ట్స్ కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని అందులో భాగంగానే నిజామాబాద్ నిఖిత్ జరిన్ కు డిఎస్పి పదవి ఇచ్చామని తెలిపారు. నిజామాబాద్ పాత కలెక్టరేట్ గ్రౌండ్లో మరియు కూల్చేసిన కలక్టరేట్ అంతా స్పోర్ట్స్ స్టేడియంగా మార్చేందుకు ప్రపోజల్సు పంపామని అన్నారు. నిజామాబాద్ కేంద్రంగా ప్రభుత్వ మహిళా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలకు ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు. కాంగ్రెస్ లో పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని అందులో భాగంగానే అన్ని జిల్లాల డిసిసి అధ్యక్షులకు కార్పొరేషన్ పదవులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చారని చెప్పారని తెలిపారు. రాబోవు సర్పంచ్ జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో 100% పైగా కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని దానికై ప్రతి చిన్న కార్యకర్త నుండి పెద్ద నాయకుడి వరకు ఇప్పటినుండే నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంత్రివర్గంలో జిల్లాకు తప్పకుండా ప్రాధాన్యం కల్పిస్తామని తెలిపారు. కేటీఆర్ ఆధ్వర్యంలో దుబాయ్ కేంద్రంగా సోషల్ మీడియాను నడుపుతూ అన్ని వక్రీకరిస్తూ మార్ఫింగ్ చేస్తూ సోషల్ మీడియాలో విడుదల చేయడం సిగ్గు చేటు అన్నారు. బాసర ట్రిబుల్ ఐటీ కాంగ్రెస్ హయాంలోనే వచ్చిందన్నారు. నిజామాబాద్ కు స్మార్ట్ సిటీ రావాలి కానీ కరీంనగర్ కు ఇచ్చారని ఇది అప్పటి రాష్ట్ర నాయకుల తప్పిదమే అని అన్నారు. 1939లో నిజామాబాద్ మున్సిపాలిటీ ఏర్పడిందని జనాభాపరంగా కూడా కరీంనగర్ కంటే నిజామాబాద్ అధికంగా ఉన్నదన్నారు.

# జిల్లాకు చేరుకున్న సీఎం కప్ క్రీడల టార్చ్ రిలే

**స్వాగతం పలికి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



**జనం వెలుగు, నిజామాబాద్, అక్టోబర్ 05:–** క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్–2024 క్రీడా పోటీల టార్చ్ రిలే శనివారం సాయంత్రం నిజామాబాద్ కు చేరుకుంది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్ టార్చ్ రిలేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. క్రీడాకారులు, ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు సిబ్బంది, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. టార్చ్ రిలేను చేతబూని, పులాంగ్ చౌరస్తా నుండి ప్రధాన వీధుల గుండా పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు ర్యాలీ జరిపారు. ప్రతీ క్రీడాకారుడు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ముత్తెన్న ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

గ్రామ స్థాయి వరకు క్రీడలను విస్తరింపజేసి క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సి.ఎం. కప్ పోటీలను ను గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో వివిధ విభాగాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో సత్తా చాటేలా వారిని తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే సీఎం కప్ పోటీల గురించి క్రీడాకారులకు తెలిసేలా విస్తృత ప్రచారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, ముఖ్య పట్టణాలు, నగరాల మీదుగా టార్చ్ రిలే నిర్వహిస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా క్రీడాకారులు సీ.ఎం కప్ పోటీలలో ప్రతిభను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, టార్చ్ రిలే కార్యక్రమ రాష్ట్ర సమన్వయకర్త కె.మధు, సంబంధిత శాఖల అధికారులు, క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటుకై పేర్లు నామోదు చేసుకొండి



**జనం వెలుగు, ఆర్మూర్:–** పట్టభద్రుల ఓట్ల కోసం ఓటర్లుగా తమ తమ పేర్లను నామోదు చేసుకోవాలని బిఆర్ఎస్ నాయకుడు, ఓయు జేఏసి వ్యవస్థాపక అధ్యక్షుడు, సిద్దార్థ డిగ్రీ కళాశాల చైర్మన్ రాజారాం యాదవ్ విజ్ఞప్తి చేశాడు. ఆర్మూర్ పట్ట ణంలోని సిద్దార్థ డిగ్రీ కళాశాలలో శనివారం పట్టభద్రుల ఎన్నిక కోసం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించాడు. హాజరైన పట్టభద్రుల ఓటర్ల కోసం అప్లికేషన్లను ఆయన విడుదల చేశాడు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు తమ తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరాడు. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎన్నిక కోసం డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు తమ తమ పేర్లను నామోదు చేసు కోవాలని ఆయన తెలిపాడు. విద్యా వంతులైన పట్టభద్రులు, ప్రజల కోసం, విద్యార్థుల కోసం, నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తులను ఎన్నుకోవాలని ఆయన సూచించాడు. అడ్డదారుల్లో అక్రమ డబ్బు సంపాదించి ఓటర్లను ప్రలోభ పెట్టే వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడం సమాజానికి మంచిది కాదని ఆయన అన్నాడు. రేపటి భవిష్యత్తును నిర్మించే, పట్టభద్రులు మంచి వివేకంతో ఆలోచించి, ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ప్రజల కోసం, పనిచేసే వ్యక్తులను ఎన్నుకొని చట్ట సభలకు పంపాలని ఆయన సూచించాడు. నవంబర్ 6వ తేదీ వరకు అర్హులైన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలని, పట్టభద్రుల ఎమ్మె ల్సీ నియోజకవర్గ ఓటర్లు ఫారం–18 లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన అన్నాడు. ఇంతకు ముందు ఓటు హక్కు కలిగి ఉన్నవాళ్లు కూడా తప్పకుండా మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపాడు. ఈ ఓటర్ నమోదు కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణంలోని వివిధ కళాశాలల నుంచి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ జర్నలిస్టుల పోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, యాదవ సంఘం జిల్లా నాయకుడు జి. లింగం యాదవ్, సివిఆర్ కాలేజ్ రెస్పాండెంట్ గిరిరాజ్ ప్రిన్సి పాల్ జాకీర్ హుస్సేన్, సిద్దార్థ డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ నవీన్ యాదవ్, అడ్వకేట్ శ్యామ్ యాదవ్, రాజేందర్ ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామి ఆశయాలను కొనసాగించాలి

**గడ్డం వెంకటస్వామి అడుగుజాడల్లో నడవాలి**

**మాల సంఘాల ఐక్యవేదిక**



**జనంవెలుగు, నిర్మల్:–** నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సంఘ భవనంలో మాల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి. మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ రాష్ట్రమంత్రి దివంగత గడ్డం వెంకటస్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ముందుగా గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి బుద్ధ వందన పంచశీల ప్రార్థన చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఈరోల పురుషోత్తం, బొబ్బిలి ప్రసాద్, గౌరవ సలహాదారులు వెలుమల రాజేశ్వర్, బొడ్డు లక్ష్మణ్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వె లుమల ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, టీం జిల్లా అధ్యక్షులు కొంతం అడెల్లు, టీం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు రాజేశ్వర్, బుధవారం పేట్ మాల సంఘం అధ్యక్షులు డోంగ్రే లక్ష్మణ్, కరెంటు గంగాధర్, సుదర్శన్, అంబకంటి ముత్తన్నలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఆయన రాష్ట్రపతి ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండెను ఆయన ఆరోగ్య పరిస్థితులు అడ్డంకులు రావడం వలన కాలేకపోయారు ఆయన జీవితంలో ఎన్నో పోరాట ఉద్యమాలు చేసి నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండి ప్రభుత్వ భూములు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ గుడిసెలు వేయించి ఇల్లు నిర్మాణాలు అయ్యేవరకు నిర్విరామ పోరాటాలు చేసేవారు అందుకు అనుగుణంగా గడ్డం వెంకటస్వామి ఆశయాలను నేరవేర్చాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఉన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఒంటెల కాపరి

- సౌదీ ఎడారి నుంచి స్వదేశానికి చేరిన నిర్మల్ జిల్లావాసి



**జనంవెలుగు, నిర్మల్:–** కువైట్ – సౌదీ అరేబియా సరిహద్దుల్లోని ఎడారిలో ఒంటెల కాపరిగా కష్టాలు అనుభవించిన నిర్మల్ జిల్లావాసి రాథోడ్ నాందేవ్ సీఎం ఏ. రేవంత్ రెడ్డి చొరవతో ఇటీవల రియాద్ నుంచి హైదరాబాద్ కు క్షేమంగా చేరుకున్నాడు. మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ లతో పాటు గల్ఫ్ బాధితుడు రాథోడ్ నాందేవ్ తన కుటుంబ సభ్యులతో శనివారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రూవి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ అనే గిరిజనుడు ఇంటిపని వీసాపై కువైట్ వెళ్లాడు. అరబ్బు యజమాని అతన్ని కువైట్ నుంచి అక్రమంగా సౌదీకి తరలించి ఒంటెల కాపరి పని చేయించాడు. యజమాని హింసను తట్టుకోలేకపోతున్నాను, నిత్యం నరకం అనుభవిస్తున్నాను, ఎడారి నుంచి నన్ను రక్షించండి అంటూ రాథోడ్ నాందేవ్ ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటూ కన్నీరుమున్నీరుగా విలపిస్తూ పంపిన ఒక సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ జీఏడీ ఎన్నారై శాఖ అధికారులు, అనిల్ ఈరవత్రితో కలిసి కువైట్, సౌదీ అరేబియా రెండు దేశాల్లోని ఇండియన్ ఎంబసీలతో, అక్కడి సామాజిక సేవకులతో, ఢిల్లీలోని విదేశాంగ శాఖతో సమన్వయము చేసి నాందేవ్ ను రక్షించి స్వదేశానికి వచ్చేలా చేశారు. సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) బృందం కృషి అభినందనీయం తెలిపారు.

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

**ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి-సుప్రీం కోర్ట్**

**హర్షం వ్యక్తం చేసిన నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్**

**జనం వెలుగు, న్యూఢిల్లీ:–** ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. జర్నలిస్టులు రాసిన కథనాలను ప్రభుత్వంపై విమర్శలుగా భావించి ఆయా జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని సూచించింది. అలా చేస్తే అది భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించినట్లే అవుతుందని పేర్కొన్నది. అదేవిధంగా జర్నలిస్ట్ అభిషేఖ్ ఉపాధ్యాయ్‌ను అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ మంజూరు చేసింది.